భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, అక్టోబర్ 14: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలి హరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

ఐటీడీఏ ఆర్‌వోఎఫ్‌ఆర్ డీటీగా లక్ష్మీనారాయణ

ఆర్‌వోఎఫ్‌ఆర్ డీటీగా లక్ష్మీనారాయణ

భద్రాచలం, అక్టోబర్ 14: భద్రాచలం ఐటీడీఏ ఆర్‌వోఎఫ్‌ఆర్ డీటీగా లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ కలెక్టరేట్‌కు వెళ్లడంతో ఆయన స్థానంలో కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకుల విభాగంలో విధులు నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణ తహసీల్దార్ ఉత్తర్వుల మేరకు డీటీఆర్‌వోఎఫ్‌ఆర్‌గా బాధ్యతలు చేపట్టారు. లక్ష్మీనారాయణను సిబ్బంది, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(పవర్)గా వేణు

ఐటీడీఏ కార్యాలయంలో విద్యుత్‌శాఖ విభాగంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(పవర్) టీ వేణు సోమవారం బాధ్యతలు చేపట్టారు. భద్రాచలం విద్యుత్‌శాఖ సబ్‌స్టేషన్‌లో ఏడీఈ ఆపరేషన్‌లో విధులు నిర్వహిస్తూ విద్యుత్‌శాఖ సీఎండీ వరుణ్‌రెడ్డి వరంగల్ ఉత్తర్వుల మేరకు ఏపీవో పవర్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్‌ను కలిశారు. ఆయనను ఏపీవో జనరల్, విద్యుత్ ఏఈ మునీర్‌పాషా, చలపతి, సుమన్ తదితరులు అభినందించారు.

ఒకే పదవికి ఇద్దరు ఎన్నిక..!

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 14: ఒకే పదవికి ఇద్దరు ఎన్నికయ్యారు. మండలంలోని ముకుందాపురం గ్రామంలో గౌడ సంఘం అధ్యక్ష పదవికి సోమవారం ఎన్నిక జరిగింది. 136 మంది సభ్యులు ఓటు వేశారు. అధ్యక్ష పదవికి పోటీ పడిన ఐలి యాకన్నకు 68, పబ్బు శ్రీనివాస్‌కు 68 ఓట్లు వచ్చాయి. దీంతో, కమిటీ సభ్యులకు ఏం చేయాలో పాలుపోలేదు. వారంతా చర్చించుకుని, చెరొక ఏడాదిపాటు పదవిలో ఉండాలని తీర్మానించారు. ముందుగా ఎవరు ఉండాలో తేల్చేందుకు టాస్ వేశారు. టాస్‌లో ఈ ఏడాది అధ్యక్ష పదవికి పబ్బు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మరో ఏడాదికి ఐలి యాకన్న ఉంటారు. ఎన్నికల అధికారిగా వల్లాల రాజయ్య, సహాయ అధికారులుగా కొత్త వెంకటేశ్వర్లు, మండ శంకర్, గట్టు కోటేశ్వరరావు వ్యవహరించారు.

కానిస్టేబుల్ కుటుంబానికి న్యాయం చేయాలని వినతి

పాల్వంచ రూరల్, అక్టోబర్ 14: కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఆయన మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సేవాలాల్ సేన నాయకులు సోమవారం పట్టణంలోని పోలీస్ తఅధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, ప్రేమ్‌చంద్, సురేష్, శ్రీను నాయక్, రవి రాథోడ్, బాదావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ సాగర్ మృతికి కొవ్వొత్తులతో నివాళి

అంజనాపురంలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న యువకులు

సారపాక, అక్టోబర్ 14: బూర్గంపహాడ్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసిన సాగర్ మృతికి నిరసనగా మండలంలోని అంజనాపురం గ్రామస్తులు సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించారు. కానిస్టేబుల్ సాగర్ మృతికి కారకులైన వారిని శిక్షించి సాగర్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేడు మండలానికి శాస్త్రవేత్తల బృందం రాక

దుమ్ముగూడెం, అక్టోబర్ 14: మండలంలో రైతులు సాగుచేసిన వరిలో ఎండాకు తెగులు సోకడంతో రైతుల ఇబ్బందుల దృష్ట్యా సెప్టెంబరు 22న 'నమస్తే తెలంగాణ'లో 'వరిలో ఎండాకు తెగులు... అన్నదాత దిగులు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాస్త్రవేత్తల బృందం మంగళవారం మండలానికి రానున్నట్లు అధికారులు తెలిపారు. శాస్త్రవేత్తలు మండలంలో రైతులు సాగుచేసిన వరి పొలాలను పరిశీలించి అన్నదాతలకు తగిన సూచనలు, సలహాలు ఇస్తారని వ్యవసాయ అధికారులు తెలిపారు.

నమస్తే తెలంగాణ మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బీటీ రోడ్లపై గుంతలు.. అధికారుల కళ్లకు గంతలు..!

పోకలగూడెం బీటీ రోడ్డుపై గుంతలు

చంద్రుగొండ, అక్టోబర్ 14: 'బీటీ రోడ్లపై గుంతలు కనిపించడం లేదా..? మీ కళ్లకు గంతలు కట్టుకున్నారా..?' అని, సంబంధిత అధికారులను మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది కురిసిన వానలకు తారు(బీటీ) రోడ్లు దెబ్బతిన్నాయి. అడుగడుగునా గుంతలతో ప్రమాదకరంగా మారాయి. ప్రధానంగా పోకలగూడెం-కర్సలబోడు, మద్దుకూరు-బెండాలపాడు-పోకలగూడెం, చంద్రుగొండ-గుర్రంగూడెం, అయ్యన్నపాలెం-సీతాయిగూడెం, తిప్పనపల్లి-మహ్మద్‌నగర్ బీటీ రోడ్లపై గుంతలు, మోకాళ్ల లోతున గోతులు పడ్డాయి. ఇవి నీటితో నిండాయి. ఈ మార్గంలో తరచుగా వెళ్లేవారు కాస్తంత జాగ్రత్తగానే ఉంటున్నారు. కానీ, మిగతా వారికి ఈ విషయం తెలియదు. వారు (పాదచారులుగానీ, వాహన చోదకులుగానీ) ఈ మార్గంలో ప్రయాణిస్తూ, రోడ్డుపై నిలిచిన నీళ్లేమోనని అనుకుని, వాటి మీదుగా వెళితే ప్రమాదం జరిగే పరిస్థితి ఉంది. ఇలా ఇప్పటికే కొన్ని ద్విచక్ర వాహనాలు ప్రమాదాలబారిన పడ్డాయి. వీటిని పూడ్చకపోవడంపై మండల ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. 'ఈ రోడ్లపై గుంతలు కనిపించడం లేదా..? మీ కళ్లకు గంతలు కట్టుకున్నారా..?' అని, సంబంధిత అధికారులను నిలదీసి ప్రశ్నిస్తున్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ చెల్లించాలి

పీవోతో మాట్లాడుతున్న కోరం సురేందర్

టేకులపల్లి, అక్టోబర్ 14: కేవోసీలోని కోల్, ఓబీ కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే రూ.5000 చొప్పున బోనస్ చెల్లించాలని ఐఎన్‌టీయూసీ ఇల్లెందు ఏరియా గౌరవ సలహాదారుడు కోరం సురేందర్ కోరారు. ఆయన సోమవారం కేవోసీ కార్మికులతోపాటు ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్‌ను కలిసి సమస్యను వివరించారు. ఎల్ఎస్ఎన్ ప్రాజెక్ట్ మేనేజర్ రామమోహన్‌రెడ్డితో మాట్లాడి ఒకటి, రెండు రోజులలో బోనస్ వేయిస్తానని పీఈవో హామీ ఇచ్చారు. యూనియన్ ప్రెసిడెంట్ ముచ్చ సుధాకర్, నాయకులు భూక్యా సర్దార్, మోకాళ్ళ పోశాలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

యానంబైలు పాఠశాల పూర్వ విద్యార్థులు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 14: మండలంలోని యానంబైలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదోతరగతి 2008-09 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం జరిగింది. జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ గురువులను సన్మానించి ఆశీస్సులు అందుకున్నారు. ఈ పాఠశాల ప్రస్తుత హెచ్ఎం ప్రకాష్, రిటైర్డ్ హెచ్ఎం ఫ్రాన్సిస్, ఉపాధ్యాయులు వీరన్న, రామారావు, భవాని, లక్ష్మి, శారమ్మ, ఉదయశ్రీ, పూర్వ విద్యార్థులు బుడగం రవి, బొప్పిశెట్టి హరీష్, షేక్ అజార్, సాగర్, సతీష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ పెన్షనర్స్ కార్యాలయానికి బీరువా వితరణ

బీరువాను అందజేసిన కొంటు లక్ష్మి సురేందర్

భద్రాచలం, అక్టోబర్ 14: భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ కార్యాలయానికి భద్రాచలానికి చెందిన కొంటు లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం సతీమణి కొంటు లక్ష్మి, కుమారుడు సురేందర్ సోమవారం బీరువాను అందజేశారు. దాతలకు ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్‌వీ ప్రసాద్, సభ్యులు కృష్ణమూర్తి, సుబ్బయ్యచౌదరి, శివప్రసాద్, నాళం సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రాజబాబు, బీ కోటయ్య, ఐలయ్య, రాజు, రామ్మోహనరావు, వెంకటస్వామి పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు భాస్కర్‌రావుకు నివాళి

మాట్లాడుతున్న ఉద్యమకారులు

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 14: తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుడు అల్లి భాస్కర్ రావు సంతాప సభను సోమవారం స్థానిక పీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉద్యమకారుల పోరాట సమితి నిర్వహించింది. అధ్యక్షుడు శ్రావణబోయిన నర్సయ్య, స భ్యులు వలీబాబా, శ్రీపాద సత్యనారాయణ, కాకెల్లి సైమన్, దామరకొండ మల్లయ్య, సఫ్తార్‌బేగ్, దేవులపల్లి రామ్మూర్తి తదితరులు నివాళులర్పించారు.

అమ్మవారి విగ్రహాల నిమజ్జనం

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 14: మండలంలోని వివిధ గ్రామాల్లో దుర్గామాత అమ్మవారి విగ్రహాలను భక్తులు సోమవారం ఉరేగించి చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఊరేగింపుల్లో చిన్నారులు, యువత, మహిళలు కోలాటం, నృత్యాలతో సందడి చేశారు.

21నుంచి ఐద్వా మహాసభలు

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఐద్వా నాయకురాళ్లు

సారపాక, అక్టోబర్ 14: ఈనెల 21, 22, 23 తేదీల్లో ఐద్వా ఆధ్వర్యంలో కొత్తగూడెంలో జరుపతలపెట్టిన రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూసుందరయ్యనగర్‌లో సోమవారం ఐద్వా నాయకురాళ్లు ఇంటింటికెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయాలని, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు దేశంలో తీవ్రంగా పెరిగిపోతున్నాయని వాటికి అరికట్టేందుకు ఈ మహాసభల్లో చర్చించడం జరుగుతుందన్నారు. సభల్లో సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యురా బృందాకారత్ పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కవులూరి నాగమణి, నూర్జహాన్, సుజాత, శ్రీదేవి, కుమారి, వెంకటరమణ, లలిత తదితరులు పాల్గొన్నారు.

కోర్టు గదికి శంకుస్థాపన

భూమి పూజ చేస్తున్న జడ్జి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 14: కొత్తగూడెంలోని ప్రిన్సిపల్ జిల్లా కోర్టు అకౌంటెంట్ కార్యాలయ గదికి కోర్టు ఆవరణలో సోమవారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి శంకుస్థాపన చేశారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, సీనియర్ సివిల్ కోర్టు సూపరింటెండెంట్ రామకృష్ణ, న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, సెక్రటరీ దీకొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్ట్ -2 పుస్తకాలు పంపిణీ

పుస్తకాలు పంపిణీ చేస్తున్న డీఈవో వెంకటేశ్వరాచారి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 14: పార్ట్-2 పాఠ్య పుస్తకాలను డీఈవో వెంకటేశ్వరాచారి సోమవారం పంపిణీ చేశారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు మొత్తం 1,43,200 పుస్తకాలను ఐదు రోజుల్లో పూర్తిగా పంపిణీ చేస్తామని అన్నారు. ఎంఈవోలు డాక్టర్ ఎం.ప్రభుదయాల్, కృష్ణయ్య, జిల్లా కో ఆర్డినేటర్ నాగరాజశేఖర్, గోడౌన్ మేనేజర్ రవి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలని వినతి

టేకులపల్లి, అక్టోబర్ 14: కోయగూడెం ఉపరితల గని కార్మికులకు వేతనాలను సకాలంలో ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎల్ఎస్ఎన్ ఓబీ కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరుతూ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.శ్రీనివాస్‌కు కార్మిక, ప్రజాసంఘాల జేఏసీ నాయకులు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు, నాయకులు బొమ్మెర్ల వరప్రసాద్, భూక్యా దళ్ సింగ్, డి.ప్రసాద్, ధర్మపురి వీరబ్రహ్మాచారి, మాలోత్ శివ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై విద్యుత్ మోటర్లు

పర్ణశాల, అక్టోబర్ 14: జలగం వెంగళరావు చారిటీ ట్రస్టు ద్వారా సబ్సిడీకి విద్యుత్ మోటర్ల కోసం అర్హులైన రైతులను ఎంపిక చేశారు. గతేడాది చర్ల, దుమ్ముగూడెం మండలాలకు 400 మోటార్లు సబ్సిడీ ద్వారా అందజేశారు. ఈ ఏడాది పైడిగూడెం, చింతకుప్ప, జిన్నెలగూడెం, కమలాపురం, బండారిగూడెం, మండలంలోని తదితర గ్రామాల నుంచి బండిరేవులోని సాగి శ్రీనివాసరాజు ఇంటి వద్ద జలగం ప్రసాదరరావును కలుసుకొని దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరాజు, ఎలక్ట్రికల్ ఏడీ ఏఈ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మీ, అక్బర్, శివ, కిరణ్, సుధాకర్, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండులో పోలీసుల తనిఖీలు

అశ్వారావుపేట, అక్టోబర్ 14: గంజాయి తదితర మాదక పదార్థాల నివారణలో భాగంగా ఎస్సై యయాతి రాజు ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండులో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని కిరాణా దుకాణాలు, అనుమానాస్పద ప్రాంతాల్లోనూ సోదాలు నిర్వహించారు. ప్రొబేషనరీ ఎస్ఐ విజయ్, డాగ్ హ్యాండ్లర్ శివ శంకర్ పాల్గొన్నారు.

నేడు తాళ్ల గొమ్ముూరులో నూతన భవనాలు ప్రారంభం

సారపాక, అక్టోబర్ 14: మండలలోని తాళ్లగొమ్ముూరు గ్రామంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని, ఐటీసీ, పంచాయతీ నిధులు రూ.10లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాలను మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభిస్తారని ఎంపీడీవో కుడుముల జమలారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

నేడు ఇల్లెందులో కరెంట్ కట్

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 14: ఇల్లెందు పట్టణంలోని 11 కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఆంబజార్, ఇందిరానగర్, సంజయ్‌నగర్, ప్రభుత్వాసుపత్రి ఏరియా, నెంబర్ 2 బస్తీ, సీతారామ టాకీస్ వెనుక ఏరియా, కాళీ మాత ఫైల్ బస్తీ, పోలీస్ స్టేషన్ ఏరియా, శివాలయం ఏరియాలలో విద్యుత్ ఉండదని వివరించారు.

నేడు సీఎం కప్ టార్చ్ రిలే ర్యాలీ

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 14: సీఎం కప్-2024లో భాగంగా టార్చ్ రిలే ర్యాలీని ఈ నెల 3న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో సీఎం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా ఈ ర్యాలీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి మంగళవారం ప్రవేశిస్తుంది. ఉదయం 6.00 గంటలకు కొత్తగూడెం సెంట్రల్ పార్క్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు టార్చ్ రిలే ర్యాలీ ఉంటుంది.

సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 14: మండలంలోని కొండాయిగూడెంలో ఆదివాసీలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ-ఎంఎల్ (న్యూడెమోక్రసీ) నాయకుడు ఉమర్ సోమవారం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు వెంకటేశ్వర్లు, కుమారి, సావిత్రి, రాధమ్మ పాల్గొన్నారు.

'నాయకపోడు' జిల్లా కమిటీ ఎన్నిక

అశ్వారావుపేట, అక్టోబర్ 14: నాయకపోడు సంఘం జిల్లా నూతన కమిటీని స్థానిక గిరిజన భవన్‌లో సోమవారం జరిగిన సమావేశం ఎన్నుకుంది. అధ్యక్షుడిగా సోమిని శివశంకర ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా తాళ్ళ దుర్గయ్య ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు పసల బుచ్చయ్య, నాయకులు పి.గోవర్ధన్, విశ్వనాథం, కొయ్యల అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

చిరుత సంచారం

జూలూరుపాడు, అక్టోబర్ 14: జూలురుపాడు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని సూరారం, ఎర్రగుట్ట, ఏన్కూరు మండలంలోని భద్రుతండా, మున్యాతండా ప్రాంతాల్లోని పంట పొలాల్లో చిరుత పులి పాద ముద్రలు ఉన్నట్లుగా అటవీ అధికారులు ధ్రువీకరించారు. జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రసాదరావు, సిబ్బంది కలిసి సోమవారం పంట పొలాల్లోని ఆ పాద ముద్రలను పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

సంస్థకు నష్టం చేకూర్చే వారిపై చర్యలు తీసుకోవాలి

మణుగూరు టౌన్, అక్టోబర్ 14: కార్మిక సంఘాల ముసుగులో ఉండి సంస్థకు నష్టం చేకూర్చే చర్యలకు పాల్పడుతున్న వారిపై యాజమాన్యం దృష్టి సారించాలని ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏరియాలో కొంత మంది అధికారుల అండదండలతో విధులు పూర్తిగా నిర్వహించకుండా మధ్యలోనే వెళ్లిపోతున్నారని, దానివల్ల వారి పని భారం ఇతర కార్మికులపై పడుతుందన్నారు. ఇదేమిటని అడిగితే ప్రశ్నించే వారిపై అధికారుల ద్వారా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి సంస్థ ప్రగతి, కార్మిక సంక్షేమం విఘాతం కలిగించే వారిపై దృష్టి సారించాలని ఆయన కోరారు.

అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రవేశాలు

మణుగూరు టౌన్, అక్టోబర్ 14: మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన ఆరు కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నాయని మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు ఏటీసీ కేంద్రంలో మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ (1 సంవత్సరం), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ (1 సంవత్సరం), ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ (1సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్-2 సంవత్సరాలు), అడ్వాన్స్ సీఎన్‌సీ మిషనింగ్ టెక్నీషియన్ (2 సంవత్సరాలు), మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ (2సంవత్సరాలు), కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. పదో తరగతి పూర్తి చేసిన వారు ఆన్‌లైన్ చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా ప్రభుత్వ ఐటీఐకి వచ్చి ప్రవేశం పొందాలని తెలిపారు.

'డాక్టరేట్' అధ్యాపకుడికి సన్మానం

అధ్యాపకుడు రాజును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 14: ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు ఎం.రాజు ఇటీవల డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆయనను ప్రిన్సిపాల్ వై.చిన్నప్పయ్య సోమవారం కళాశాలలో సత్కరించి, అభినందించారు. అధ్యాపకులు ప్రభాకర్‌రావు, కృష్ణవేణి, డాక్టర్ బి.నాగేశ్వరరావు, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రాకేశ్ శ్రీరామ, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఫార్మర్ నెపంతో ఒకరి హత్య

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 14 : ఇన్‌ఫార్మర్ నెపంతో ఒకరిని హత్య చేసిన ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో సోమవారం వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. సుక్మా జిల్లా ముటేలి గ్రామానికి చెందిన దిర్దోలి లచ్చు అనే వ్యక్తిని మావోయిస్టులు ఆదివారం అర్ధరాత్రి అతడి ఇంటి నుంచి అపరించుకుని తీసుకెళ్లారు. ఈ క్రమంలో పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి అతి దారుణంగా హత్య చేశారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి యువకుడు మృతి

చంద్రుగొండ, అక్టోబర్ 14: చేపల వేటకు చెరువులోకి దిగిన యువకుడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. కుటుంబీకులు, గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని గానుగపాడు గ్రామస్తుడు పద్దం చంటి(29), చేపలు పట్టేందుకని గ్రామంలోని నల్ల చెరువులోకి సోమవారం దిగాడు. అప్పటికే చెరువులో అమర్చిన వలను తీసుకొచ్చే క్రమంలో కాలు జారి నీట మునిగి మృతి చెందాడు. అతడికి తల్లిదండ్రులు ముత్తమ్మ-లక్ష్మయ్య ఉన్నారు. మృతదేహాన్ని పోలీసులు బయటకు తీయించి, పోస్టుమార్టం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ యువకుడి మృతిపై తమకు ఎటువంటి రాతపూర్వక ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

గౌరారంలో మరొకరు..

పర్ణశాల, అక్టోబర్ 14: మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన మట్ట వీరయ్య (45) చేపల వేటకు వెళ్లి మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగాపురం గ్రామం నుంచి గౌరారంలో ఉన్న తన అక్క వద్దకు వెళ్లి వారి పొలంలో కలుపుమందు కొట్టి వస్తానని చెప్పి ఆదివారం వెళ్లాడు. అక్కడ కలుపు మందు కొట్టిన తర్వాత మధ్యాహ్నం గౌరారం గ్రామంలోని చెరువు వద్దకు చేపల కోసం వెళ్లి నీటిలో దిగి మునిగి ఊపిరాడక మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

సారపాక, అక్టోబర్ 14: సారపాకలో సరైన పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి బాధ్యులపై కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రూ.3 లక్షల విలువైన సొత్తు చోరీ

అశ్వారావుపేట, అక్టోబర్ 14: పట్టణంలోని ఓ ఇంట్లో చోరీ జరిగింది. బాధిత కుటుంబం తెలిపిన వివరాలు.. స్థానిక బీఆర్ఎస్ నగర్ నివాసి బి.మురళి, కుటుంబీకులు రెండు రోజుల కిందట బంధువుల ఊరికి వెళ్లి ఆదివారం తిరిగొచ్చారు. తాళం పగులగొట్టి, తలుపులు తెరిచి ఉండడంతో పోలీసులకు సమాచారమిచ్చ